RNI: TELTEL12215
https://youtube.com/@PrabhathasuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :199 EDITOR: CHERUKU UPENDAR, DATE : MONDAY 04 DECEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 199 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : సోమవారం 04 డిసెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## సీఎం కేసీఆర్ రాజీనామా

### ఆమోదం తెలిపిన గవర్నర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ తన రాజీనామా లేఖను సీఎంవో కార్యాలయ సిబ్బందితో గవర్నర్‌కు

మిగతా 4లో

# కాంగ్రెస్‌కు పట్టం

## ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి - ఉపముఖ్యమంత్రిగా బట్టి విక్రమార్క ?

## నేడు శాసన సభాపక్ష సమావేశం

### నేడు రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం

| | |
|---|---|
| | 64 |
| | 39 |
| | 08 |
| | 07 |
| | 01 |

తెలంగాణ శాసన సభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు అధికారాన్ని కట్టపెట్టారు. 119 మంది స్థానాలకు గాను 64 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, బీఆర్ఎస్ అభ్యర్థులు 39 స్థానాల్లో గెలుపొందారు. 8 చోట్ల బీజేపీ, 7 చోట్ల ఎంఐఎం, ఒక చోట సీపీఐ గెలిచాయి. అందులో 26 ఏండ్ల పిన్నవయస్కులు మైనంపల్లి రోహిత్ (26), యశస్వీ రెడ్డి(26), పర్ణికా రెడ్డి(30) ఉన్నారు. వీరు ముగ్గురూ కాంగ్రెస్ నుంచి గెలిసినవారే కావడం విశేషం. 2018 శాసనసభ ఎన్నికలలో ఆరుగురు మహిళలు మాత్రమే ప్రాతినిధ్యం వహించగా.. 2023 శాసనసభలో 9మంది మహిళలు అడుగు పెట్టనున్నారు. అంతే కాదు ఉమ్మడి నల్గొండలో కోమటరెడ్డి బ్రదర్ విజయం సాధించగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్నదమ్ములు గడ్డం వివేక్, వివేక్ లు గెలుపొందారు. ఉమ్మడి నల్గొండలో భార్యభర్తలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి విజేయకేతనం ఎగరవేయగా, హైదరాబాద్ నగరంలో మామా అల్లుళ్లు సిహెచ్ మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి గెలిచారు. కేసీఆర్ తోపాటు ఆయన కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావులు విజయం సాధించారు.

- ప్రభాత సూర్యుడు -హైదరాబాద్







పాల్వాయి హరీష్ బాబు
బీజేపీ
సిర్పూర్



గడ్డం వివేకానంద్
కాంగ్రెస్
చెన్నూరు


గడ్డం వినోద్
కాంగ్రెస్
బెల్లంపల్లి


కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
కాంగ్రెస్
మంచిర్యాల



కోవా లక్ష్మీ
బీఆర్ఎస్
ఆసిఫాబాద్


వెడ్మ భొజ్జు
కాంగ్రెస్
ఖానాపూర్


పాయల్ శంకర్
బీజేపీ
ఆదిలాబాద్


అనిల్ జాదవ్
బీఆర్ఎస్
బోథ్


మహేశ్వర్ రెడ్డి
బీజేపీ
నిర్మల్


రామారావు పవార్
బీజేపీ
ముథోల


పైడి రాజశేఖర్ రెడ్డి
బీజేపీ
ఆర్మూర్



పి.సుదర్శన్ రెడ్డి
కాంగ్రెస్
బోధన్


లక్ష్మీకాంతరావు
కాంగ్రెస్
జుక్కల్‌తోట


పోచారం శ్రీనివాస రెడ్డి
బీఆర్ఎస్
బాన్సువాడ


కె. మదన్ మోహన్ రావు
కాంగ్రెస్
ఎల్లారెడ్డి

## నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు




న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈరోజు ఉదయం 10 గంటలకు పార్లమెంటరీ పార్టీ నేతలు సమావేశం కానున్నారు. ఈ భేటీలో సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై నేతలు చర్చించనున్నారు. ఈ సమావేశాల్లో 3 భారతీయ నేరన్యాయ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దాంతో పాటు ఎన్నికల కమిషనర్ల నియామకాల బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉందని టాక్. మరోవైపు సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోమవారం ఉదయం ఇండియా కూటమి నేతలు సమావేశం కానున్నారు. మొయిత్రా అంశంతో

మిగతా 4 లో

## ఈ విజయం అమరవీరులకు అంకితం

- ప్రజల తీర్పునకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ప్రగతిభవన్‌ను ఇక నుంచి ప్రజాభవన్‌గా మారుస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును అమరులకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజల తీర్పుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో గాంధీభవన్‌కు వచ్చిన రేవంత్ ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో రాష్ట్ర ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, వీహెచ్, విజయశాంతి తదితరులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు.

మిగతా 2లో

## డీజీపీపై ఈసీ వేటు

- కోడ్ ఉల్లంఘించినందుకు సస్పెన్షన్
- ఇద్దరు అదనపు డీజీలకు నోటీసులు
- నూతన డీజీపీగా రవిగుప్తా నియామకం..ఉత్తర్వులు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్‌ఈసీ) ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, మరో ఇద్దరు అదనపు డీజీలు మహేశ్ భగవత్ (సీఐడీ అదనపు డీజీ), సంజరు కుమార్ జైన్ (రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ)లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన తాజా ఉత్తర్వులు ఐపీఎస్ వర్గాల్లో కలకలం రేపింది. కాగా నూతన డీజీపీగా రవిగుప్తా నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ

మిగతా 2లో

| | | |
|---|---|---|
| వెంకట రమణా రెడ్డి | బీజేపీ | కామారెడ్డి |
| సూర్య నారాయణ | బీజేపీ | నిజామాబాద్ అర్బన్ |
| రేకులపల్లి భూపతి రెడ్డి | కాంగ్రెస్ | నిజామాబాద్ రూరల్ |
| వేముల ప్రశాంత్ రెడ్డి | బీఆర్ఎస్ | బాల్కొండ |
| కల్వకుంట్ల సంజయ్ | బీఆర్ఎస్ | కోరట్ల |
| డాక్టర్ సంజయ్ | బీఆర్ఎస్ | జగిత్యాల |
| అడ్లూరి లక్ష్మణ్ కుమార్ | కాంగ్రెస్ | ధర్మపురి |
| మక్కన్ సింగ్ రాజ్ ధాకూర్ | కాంగ్రెస్ | రామగుండం |
| దుద్దిళ్ల శ్రీధర్ బాబు | కాంగ్రెస్ | మంథని |
| చింతకుంట్ల వినయ రమణ రావు | కాంగ్రెస్ | పెద్దపల్లి |
| గంగుల కమలాకర్ (ఆధిక్యం) | కాంగ్రెస్ | కరీంనగర్ |
| మేడిపల్లి సత్యం | కాంగ్రెస్ | చొప్పదండి |
| ఆది శ్రీనివాస్ | కాంగ్రెస్ | వేములవాడ |
| కేటీఆర్ | బీఆర్ఎస్ | సిరిసిల్ల |
| కె.సత్యనారాయణ | కాంగ్రెస్ | మానకొండూరు |
| పాడి కౌశిక్ రెడ్డి | బీఆర్ఎస్ | హుజూరాబాద్ |
| పొన్నం ప్రభాకర్ | కాంగ్రెస్ | హుస్నాబాద్ |
| హరీశ్ రావు | బీఆర్ఎస్ | సిద్దిపేట |
| మైనంపల్లి రోహిత్ రావు | కాంగ్రెస్ | మెదక్ |
| పట్లోళ్ల సంజీవ రెడ్డి | కాంగ్రెస్ | నారాయణ్‌ఖేడ్ |
| దామోదర రాజనర్సింహ | కాంగ్రెస్ | ఆందోల్ |
| సునీత లక్ష్మారెడ్డి | బీఆర్ఎస్ | నర్సాపూర్ |
| కె.మాణిక్ రావు | బీఆర్ఎస్ | జహీరాబాద్ |
| చింతా ప్రభాకర్ | బీఆర్ఎస్ | సంగారెడ్డి |
| గూడెం మహిపాల్ రెడ్డి | బీఆర్ఎస్ | పటాన్‌చెరు |
| కొత్త ప్రభాకర్ రెడ్డి | బీఆర్ఎస్ | దుబ్బాక |
| కేసీఆర్ | బీఆర్ఎస్ | గజ్వేల్ |
| చామకూర మల్లారెడ్డి | బీఆర్ఎస్ | మేడ్చల్ |
| మర్రి రాజశేఖర్ రెడ్డి | బీఆర్ఎస్ | మల్కాజిగిరి |
| కేపీ వివేకానంద్ | బీఆర్ఎస్ | కుత్బుల్లాపూర్ |
| మాధవరం కృష్ణారావు | బీఆర్ఎస్ | కూకట్‌పల్లి |
| బండారి లక్ష్మారెడ్డి | బీఆర్ఎస్ | ఉప్పల్ |
| మల్‌రెడ్డి రంగారెడ్డి | కాంగ్రెస్ | ఇబ్రహీంపట్నం |
| డి.సుధీర్ రెడ్డి | బీఆర్ఎస్ | ఎల్బీ నగర్ |
| సబితా ఇంద్రారెడ్డి | బీఆర్ఎస్ | మహేశ్వరం |
| టి.ప్రకాశ్ గౌడ్ | బీఆర్ఎస్ | రాజేంద్రనగర్ |
| అరెకపూడి గాంధీ | బీఆర్ఎస్ | శేరిలింగంపల్లి |
| కాలె యాదయ్య | బీఆర్ఎస్ | చేవెళ్ల |
| తమ్మన్నగారి రామ్మోహన్ రెడ్డి | కాంగ్రెస్ | పరిగి |
| గడ్డం ప్రసాద్ కుమార్ | కాంగ్రెస్ | వికారాబాద్ |
| బి.మనోహర్ రెడ్డి | కాంగ్రెస్ | తాండూరు |
| ముఠా గోపాల్ | బీఆర్ఎస్ | ముషీరాబాద్ |
| అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా | ఎంఐఎం | మలక్ పేట్ |
| కాలేరు వెంకటేశ్ | బీఆర్ఎస్ | అంబర్‌పేట |
| దానం నాగేందర్ | బీఆర్ఎస్ | ఖైరతాబాద్ |
| మాగంటి గోపీనాథ్ | బీఆర్ఎస్ | జూబ్లీహిల్స్ |
| తలసాని శ్రీనివాస్ యాదవ్ | బీఆర్ఎస్ | సనత్‌నగర్ |
| మహ్మద్ మజీద్ హుస్సేన్ | ఎంఐఎం | నాంపల్లి |
| కౌసర్ మొహియుద్దీన్ | (ఎంఐఎం) | కార్వాన్ |
| రాజాసింగ్ | బీజేపీ | గోషా మహల్ |
| మీర్ జుల్ఫికర్ అలీ | ఎంఐఎం | చార్మినార్ |
| అక్బరుద్దీన్ ఓవైసీ | ఎంఐఎం | చాంద్రాయణగుట్ట |



జాఫర్ హుస్సేన్
ఎంఐఎం
యాకుత్‌పుర

అనుముల రేవంత్ రెడ్డి
కాంగ్రెస్
కొడంగల్

మధుసూదన్ రెడ్డి (ఆధిక్యం)
కాంగ్రెస్
దేవరకద్ర

విజయుడు
బీఆర్ఎస్
అలంపూర్

కె.శంకరయ్య
కాంగ్రెస్
షాద్‌నగర్

బత్తుల లక్ష్మారెడ్డి
కాంగ్రెస్
మిర్యాలగూడ

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
కాంగ్రెస్
నల్గొండ

మందుల శ్యాములు
కాంగ్రెస్
తుంగతుర్తి

మామిడాల యశస్విని
కాంగ్రెస్
పాలకుర్తి

ప్రకాశ్ రెడ్డి
కాంగ్రెస్
పరకాలరేవూరి

గండ్ర సత్యనారాయణరావు
కాంగ్రెస్
భూపాలపల్లి

తుమ్మల నాగేశ్వర రావు
కాంగ్రెస్
ఖమ్మం

మట్టా రాగమయి
కాంగ్రెస్
సత్తుపల్లి




మహ్మద్ ముబీన్
ఎంఐఎం
బహదూర్‌పుర

చిట్టెం పర్ణికా రెడ్డి
కాంగ్రెస్
నారాయణపేట

వాకిటి శ్రీహరి
కాంగ్రెస్
మక్తల్

డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి
కాంగ్రెస్
నాగర్‌కర్నూల్

జూపల్లి కృష్ణారావు
కాంగ్రెస్
కొల్లాపూర్

నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి
కాంగ్రెస్
హుజూర్‌నగర్

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
కాంగ్రెస్
మునుగోడు

బీర్ల ఐలయ్య
కాంగ్రెస్
ఆలేరు

జాటోత్ రామచందర్ నాయక్
కాంగ్రెస్
డోర్నకల్

నాయిని రాజేందర్ రెడ్డి
కాంగ్రెస్
వరంగల్ వెస్ట్

డి.అనసూయ (సీతక్క)
కాంగ్రెస్
ములుగు

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
కాంగ్రెస్
పాలేరు

కూనంనేని సాంబశివరావు
సీపీఐ
కొత్తగూడెం



పద్మారావు గౌడ్
బీఆర్ఎస్
సికింద్రాబాద్

యెన్నం శ్రీనివాస్ రెడ్డి
కాంగ్రెస్
మహబూబ్‌నగర్

తూడి మేఘారెడ్డి
కాంగ్రెస్
వనపర్తి

చిక్కుడు వంశీ కృష్ణ
కాంగ్రెస్
అచ్చంపేట

నేనావత్ బాలూ నాయక్
కాంగ్రెస్
దేవరకొండ

నలమడ పద్మావతి రెడ్డి
కాంగ్రెస్
కోదాడ

కుంభం అనిల్ కుమార్ రెడ్డి
కాంగ్రెస్
భువనగిరి

పల్లా రాజేశ్వర్ రెడ్డి
బీఆర్ఎస్
జనగామ

భుక్యా మురళీ నాయక్
కాంగ్రెస్
మహబూబాబాద్

కొండా సురేఖ
కాంగ్రెస్
వరంగల్ ఈస్ట్

పాయం వెంకటేశ్వర్లు
కాంగ్రెస్
పినపాక

మల్లు భట్టి విక్రమార్క
కాంగ్రెస్
మధిర

జారె ఆదినారాయణ
కాంగ్రెస్
అశ్వారావుపేట



లాస్య నందిత సాయన్న
బీఆర్ఎస్
సికింద్రాబాద్ కంటోన్మెంట్

అనిరుధ్ రెడ్డి
కాంగ్రెస్
జడ్చర్ల

కృష్ణ మోహన్ రెడ్డి
బీఆర్ఎస్
గద్వాల

కసిరెడ్డి నారాయణరెడ్డి
కాంగ్రెస్
కల్వకుర్తి

కుందూరు జయవీర్ రెడ్డి
కాంగ్రెస్
నాగార్జున సాగర్

జగదీశ్ రెడ్డి
బీఆర్ఎస్
సూర్యాపేట

వేముల వీరేశం
కాంగ్రెస్
నకిరేకల్

కడియం శ్రీహరి
బీఆర్ఎస్
స్టేషన్ ఘన్‌పూర్

దొంతి మాధవరెడ్డి (ఆధిక్యం)
కాంగ్రెస్
నర్సంపేట

కేఆర్ నాగరాజు (ఆధిక్యం)
కాంగ్రెస్
వర్ధన్నపేట

కనకయ్య
కాంగ్రెస్
ఇల్లందుకోరం

మాలోతు రాందాస్
కాంగ్రెస్
వైరా

డాక్టర్ తెల్లం వెంకట్రావు
బీఆర్ఎస్
భద్రాచలం

## సీఎం కేసీఆర్ రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

పంపించారు. సీఎం రాజీనామాను ఆమోదించిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సూచించినట్టు సమచారం. కాగా ఏ ముఖ్యమంత్రి ఆయనా ఓటమి చవిచూసినప్పుడు ఆనవాయితాగా గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పిస్తారు. అయితే కేసీఆర్ మాత్రం గవర్నర్‌ను నేరుగా కలువకుండా సిబ్బందితో రాజానామా లేఖను పంపించడం చర్చనియాంశంగా మారింది. కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం.

## నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

పాటు.. ద్రవ్యోల్బణం, మణిపుర్ హింస, కేంద్ర దర్యాప్తు సంస్థలు దుర్వినియోగమవుతున్న తీరుపై ప్రభుత్వాన్ని విపక్షాలు నిలదీసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా జరిగిన సార్వత్రిక సెమీఫైన్?లో మూడు రాష్ట్రాల్లో విజయకేతనం ఎగురవేసిన బీజేపీ ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలను ఇరుకున పెట్టే వ్యూహాలతో రెడీగా ఉంది. లోక్‌సభలో ప్రశ్నలు అడగడానికి డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా అంశం ఈ సమావేశాల్లో తీవ్ర అలజడిని రేపే అవకాశం ఉంది.

## ఈ విజయం అమరవీరులకు అంకితం

(మొదటిపేజీ తరువాయి)

డిసెంబర్ 3, 2009న శ్రీకాంతచారి అమరుడయ్యారని గుర్తు చేశారు. ఇవాళ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చి శ్రీకాంతాచారికి ఘన నివాళులర్పించారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞత తెలిపే అవకాశం ఇచ్చినందుకు ప్రజలందరికి దన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం అప్పగించి మాపై మరింత బాధ్యతను పెంచారని చెప్పారు. భారత్ జోడో యాత్ర ద్వారా తెలంగాణలో రాహుల్ గాంధీ స్ఫూర్తిని నింపారని గుర్తు చేశారు. తెలంగాణతో తమది కుటుంబ అను బంధమని చెప్పి రాహుల్ గాంధీ ప్రజల్లో విశ్వాసం నింపారని కొనిడాయారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అండతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నారు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్షాలు హేతుబద్ధంగా వాదించేందుకు కాంగ్రెస్ అవ కాశమిస్తుందన్నారు. ప్రభుత్వ ఏర్పాటు కార్యక్రమానికి విపక్షాలతోపాటు అం దరినీ ఆహ్వానిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసా మని హామీ ఇచ్చారు. ప్రభుత్వంలో సీపీఐ, జనసమితి తోపాటు సీపీఐ(ఎం)ను కూడా కలుపుకునిపోతామనీ, వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. కూటమి గెలుపుకు సహకరించినందుకు సీపీఐ, కోదండరాంకు కతజ్ఞతలు చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకా రం ఆరు గ్యారంటీలకు చట్ట బద్ధత కల్పిస్తామన్నారు. ప్రజా తీర్పును బీఆర్ ఎస్ శిరసావహించాలని కోరారు. ప్రభుత్వ ఏర్పాటుకు వారి వైపు నుంచి సహకారం ఉంటుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. పరిపాలన ఇక గతం లోలా ఉండబోదని హామీ ఇచ్చారు. సచివా లయ గేట్లు సామాన్యులకు తెరిచే ఉంటాయన్నారు. సామాన్యలకు అందులో ప్రవేశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాం గ్రెస్‌ను అభినందిస్తూ ట్వీట్ చేసిన మంత్రి కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## అసెంబ్లీకీ 15 మంది డాక్టర్లు

### - అసెంబ్లీకీ 15 మంది డాక్టర్లు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



రాష్ట్రంలో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో 15 మంది డాక్టర్లు విజయం సాధించారు. వీరిలో 11 మంది కాంగ్రెస్ నుంచి గెలుపొందగా, ఒకరు బీజేపీ, ముగ్గురు బీఆర్‌ఎస్ నుంచి విజయం సాధించారు. వారిలో కాంగ్రెస్ అభ్యర్థులు డాక్టర్ రామ్ చందర్ నాయక్ (డోర్నకల్), డాక్టర్ వంశీ కృష్ణ (అచ్చంపేట), డాక్టర్ మురళీ నాయక్ (మహబూబాబాద్), డాక్టర్ సత్యనారాయణ (మానకొండూరు), డాక్టర్ మైనంపల్లి రోహిత్ (మెదక్), డాక్టర్ పర్ణిక రెడ్డి (నారాయణపేట్), డాక్టర్ సంజీవ రెడ్డి (నారాయణఖేడ్), డాక్టర్ వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి (నాగర్ కర్నూల్), డాక్టర్ భూపతి రెడ్డి (నిజామాబాద్ రూరల్), డాక్టర్ రాగమయి (సత్తుపల్లి) ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి డాక్టర్ తెల్లం వెంకట్రావు (భద్రాచలం), డాక్టర్ కల్వకుంట్ల సంజరు (కోరుట్ల), డాక్టర్ సంజరు (జగిత్యాల), బీజేపీ నుంచి డాక్టర్ పాల్వాయి హరీశ్ (సిర్పూర్) విజయాన్ని సాధించారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు గానూ 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలిచిన అభ్యర్థులు వత్తిరీత్యా డాక్టర్లు కావడం విశేషం. మొత్తం అసెంబ్లీలోనే 17.85 శాతంగా ఉండటం గమనార్హం.

## 26 ఏండ్లకే అసెంబ్లీకి ఎన్నిక

### - మెడిసిన్‌లో పీజీ చదివిన రోహిత్‌రావు

మెదక్- ప్రభాత సూర్యుడు

అతిచిన్న వయసులోనే అసెంబ్లీ మెట్లు ఎక్కిన వారిలో మైనంపల్లి రోహిత్ రావు ఒకరు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కొడుకైన మైనంపల్లి రోహిత్‌రావు విదేశాల్లో వైద్య విద్యలో పీజీ చేశారు. ఆర్నెళ్ల క్రితమే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. తండ్రి ఎమ్మెల్యేగా గెలిచిన బీఆర్‌ఎస్‌లో చేరి మెదక్ నియోజకవర్గంలో క్రియాశీలకంగా పనిచేశారు. మైనంపల్లి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గమంతటా సేవా కార్యక్రమాలు చేశారు. విద్య, వైద్యం కోసం ఆర్థిక సహాయం చేస్తూ ప్రజలకు దగ్గరయ్యారు. బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ చేరిన తండ్రికొడుకులిద్దరికీ టికెట్ వచ్చాయి. దాంతో మైనంపల్లి రోహిత్‌రావు మెదక్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిపై విజయం సాధించారు. 1997 డిసెంబర్ 1న జన్మించిన రోహిత్‌రావు వయసు 26 మాత్రమే. అతి చిన్న వయసులో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు.

# నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం..

## ప్రతిపక్ష పార్టీగా సమర్థంగా వ్యవహరిస్తాం..:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు



ప్రతిపక్ష పార్టీగా ప్రజలు ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తామనీ, శాసన సభలో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాతీర్పును శిరసావహిస్తూ కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేసినట్టు చెప్పారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేసినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదన్నారు. 119 స్థానాలకు గాను ప్రజలు 39 స్థానాలు ఇచ్చి ప్రతిపక్ష పాత్ర పోషించమని ఆదేశించారని చెప్పారు. ఓటమిని గుణపాఠంగా తీసుకుని..పాఠాలు నేర్చుకుంటామ న్నారు. 23 ఏండ్లలో ఎన్నో ఎదురు దెబ్బలు తగిలాయని గుర్తు చేశారు. ప్రజల దయతో రెండు పర్యాయాలు అధికారం చేపట్టామన్నారు. అదివారం నాటి ఫలితాలు కొంత నిరాశపర్చినా.. బాధలేదన్నారు. రాజకీయాల్లో ఇవన్నీ సహజమని తెలిపారు. నాయకులు, కార్యకర్తల కృషి, పోరాట ఫలితంగానే బీఆర్ఎస్ 39 సీట్లు గెలుచుకుందన్నారు. ప్రతిపక్ష పాత్రలో కూడా అలవోకగా ఇమిడిపోతామని తెలిపారు. ప్రజల పక్షాన, ప్రజల గొంతుకగా పనిచేస్తామని చెప్పారు. మా పార్టీ శ్రేణులతో పాటు అడుగ డుగునా అండగా నిలబడిన, సహకరించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత చాలా అవసరమన్నారు. గెలుపైనా, ఓటమైనా ఒకేరకంగా తీసుకోవాలని కేసీఆర్ నేర్పించారని గుర్తుచేశారు. గతంలో కంటే రెట్టింపుగా కష్టపడ తామన్నారు. కార్యకర్తలు ఎవరూ నిరాశపడొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆకాంక్షలక నుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నడపాలని కేటీఆర్ కోరారు.

## డీజీపీపై ఈసీ వేటు

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. వివరాళ్లోకెళ్తే.. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధిక్యాన్ని సూచిస్తూ ఫలితాలు వెల్లడవుతున్న సమయంలో దాదాపు పన్నెండు గంటల ప్రాంతంలో రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌తో పాటు అదనపు డీజీలు మహేశ్ భగవత్, సంజరుకుమార్ జైన్‌లు జూబ్లిహిల్స్‌లోని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంతేగాక, 9వ తేదీన ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించిన ఏర్పాట్ల గురించి కూడా చర్చించి అక్కడి నుంచి వెళ్లినట్టు తెలిసింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసు కున్న రాష్ట్ర ఎన్నికల కమిషన్.. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా రాజకీయ నాయకులను కలవరాదనే నిబంధనలు డీజీపీ అంజనీకుమార్ ఉల్లంఘించా రంటూ ఆయననను వెంటనే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, డీజీపీ వెంట వెళ్లిన ఇద్దరు అదనపు డీజీలకు తాము ఎందుకు అక్కడకు వెళ్లారో సమాధానమివ్వాలంటూ ఆ ఇద్దరు అధికారులకు కూడా నోటీసులను జారీ చేసింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన తాజా ఆదేశాలు రాష్ట్ర పోలీసు శాఖలో కలకలం రేపాయి. అప్పటికే ఈ ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు రేవంత్‌రెడ్డిని కలవటంపై ఐపీఎస్ వర్గాల్లో చర్చ సాగింది. ఎన్నికల వేళ పోలీసు అధికారుల బదిలీలు, సస్పెండ్‌లు ఇదిలా ఉంటే, రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు నగర పోలీసు కమిషనర్‌గా ఉన్న సి.వి ఆనంద్, వరంగల్ కమిషనర్ రంగనాథ్, కరీంనగర్ కమిషనర్ సుబ్బారాయుడు, నిజామాబాద్ కమిషనర్ సత్యనారాయణతో పాటు 23 మంది ఎస్పీలను ఈసీ బదిలీ చేసింది. అనంతరం, సోదాల సందర్భంగా దొరికిన డబ్బులకు సంబంధించి అసలు నిందితుడి పేరును కప్పి పుచ్చటానికి ప్రయత్నించారనే ఆరోపణలపై నగర సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ సీఐ జహంగీర్‌లను కూడా ఈసీ సస్పెండ్ చేసింది.

**ఇన్‌చార్జ్ డీజీగా సీనియర్ ఐపీఎస్ అధికారి?**

ఇదిలా ఉంటే, ఎన్నికల ఫలితాలు వెల్లడై రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమవుతున్న తరుణంలో రాష్ట్రంలో శాంతి భద్రతను పర్యవేక్షించాల్సిన డీజీపీ పోస్టు ఖాళీగా ఉండకుండా ప్రత్యామ్నాయ చర్యలపై ఈసీ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టిని సారించినట్టు తెలిసింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన డీజీపీ పోస్టుకు సీనియర్ ఐపీఎస్‌ను ఎంపిక చేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి విచక్షణపై ఆధారపడి ఉంటుంది. అయితే, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయటం, కొత్త కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయటానికి సమయం పడుతుండటంతో అప్పటి వరకు తాత్కాలికంగా ఒక సీనియర్ ఐపీఎస్ అధికారిని ఇన్‌చార్జ్ డీజీగా నియమించే అవకాశాలున్నాయని ఐపీఎస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకోసం రాష్ట్రంలో ప్రస్తుతం డీజీపీ స్థాయి హోదాలో ఉండి రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్న జితేందర్, రాష్ట్ర ఏసీబీ డైరెక్టర్ జనరల్ రవి గుప్తాలు ఎంపిక చేయగా..రవి గుప్తాను రాష్ట్ర డీజీపీగా నియమించింది.




## 6న ఇండియా కూటమి భేటీ

### -లోక్‌సభ ఎన్నికల వ్యూహంపై చర్చ

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు ఈ నెల 6న ఢిల్లీలో సమావేశమవు తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో ఈ సమావేశం జరుగుతుంది. వచ్చే సంవత్సరం జరిగే లోక్ సభ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై ఈ భేటీలో చర్చిస్తారు. ఎన్నికలకు ముందు బీజేపీని ఎలా ఎదుర్కో వాలనే విషయంపై చర్చించి కార్యాచరణను ఖరారు చేస్తారు. ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వివిధ రాష్ట్రాల్లో జరుపుతున్న ర్యాలీలను ప్రతిపక్ష కూటమి నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎన్నికలు పూర్తవడం తో మళ్లీ ఈ ర్యాలీలను ప్రారంభిస్తారు. ప్రతిపక్ష కూటమిలోని 26 భాగస్వామ్య పక్షాలు ఇప్పటి వరకూ మూడు దఫాలుగా సమావేశమ య్యాయి. పాట్నా, బెంగళూరు, ముంబయిలో ఈ భేటీలో జరిగాయి.

## ఈటల రెండు చోట్లా ఓటమి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

బీజేపీ జాతీయ నాయకత్వం తమ పార్టీ తురుపు ముక్కగా భావించిన ఈటల రాజేందర్ రెండు చోట్లా పరాజయం పాలయ్యారు. తెలంగాణలోనూ బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేంద్ సర్కారును ప్రయోగించిన తరహాలోనే గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌పై ఈటల రాజేందర్‌ను బీజేపీ బరిలోకి దింపింది. దీంతో పాటు హుజురాబాద్‌లోనూ ఆయన పోటీచేశారు. కానీ, రెండు చోట్లా ఆయన ఓటమిపాలయ్యారు. గజ్వేల్‌లో సీఎం చేతిలో ఘోర పరాభవం పాలయ్యారు. 45 వేల పైచిలుకు ఓట్లతో ఓటమి చవిచూశారు. హుజూ రా బాద్‌లో 16873 ఓట్లతో పాడి కౌశిక్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు.

హుజురా బాద్‌లో బీజేపీ పాత శ్రేణులు ఆయనకు పూర్తిగా సహకరించకపోవడం, తాను ఓడిపోతే శవయాత్ర చూడాల్సి వస్తుందని కౌశిక్‌చేసిన భావోద్వేగ ప్రకటన ఈటల ఓటమికి కారణమయ్యాయనే చర్చ నడుస్తున్నది. ఈటల రాజేందర్ గజ్వేల్‌పై ఎక్కువ కేంద్రీకరించారు. హుజురాబాద్‌లో ఆయన భార్య జమున అంతా తానై చూసుకున్నారు. ఇద్దరు తలో నియోజకవర్గంలో అంతా తామై పనిచేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈటల రాజేందర్ బీఆర్‌ఎస్‌ను వీడి ఆ పార్టీనీ, ఇటు తన రాజకీయ జీవితాన్ని ఆగం చేసుకున్నారనే చర్చ నడుస్తున్నది.

## చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారం

### – చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్

విజయనగరం - ప్రభాత సూర్యుడు



ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ గురజాడ విశిష్ట పురస్కా రం అందుకున్నారు. విజ యనగరంలోని ఆనంద గజపతి ఆడిటోరియంలో గుర జాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యాన అవార్డు ప్రధానో త్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. కళా, సాంస్కృతిక రంగాల్లో కృషి చేసిన వారికి ఏటా గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నారు. ఈ ఏడాది చంద్ర బోస్‌ను ఎంపిక చేశారు. తొలుత గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ చంద్రబోస్‌కు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ గురజాడ అవార్డు దక్కడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈ ఏడాది తన జీవితంలో మరచిపోలేనిదని తెలిపారు. భవిష్యత్తులో సంఘ పరివర్తనకు ఉపయోగపడే పాటలు రాస్తానని వెల్లడించారు. హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ చంద్రబోస్ మహాకవుల వారసుడని, ఆయనకు తెలుగు భాష అంటే వల్లమాలిన అభిమానమని తెలిపారు. మన భాషలో మనం మాట్లాడుకుంటే బంధాలు, బంధుత్వాలు బలపడతాయ న్నారు. అనంతరం గురజాడ వారసులను చంద్రబోస్ ఆధ్వర్యాన సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలతో కన్యాశుల్కం నాటికను ప్రదర్శించారు. సమాఖ్య కార్యదర్శి కాపుగంటి ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సూర్యప్రకాశ్, న్యాయవాది కోలగట్ల తమ్మన్నశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్‌లో 16 మంది మంత్రుల ఓటమి

### - సీఎం గెహ్లాట్ రాజీనామా

జైపూర్ - ప్రభాత సూర్యుడు:

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌తో సహా పోటీ చేసిన 25 మంది మంత్రుల్లో తొమ్మిది మంది గెలుపొందగా, 16 మంది ఓటమి చెందారు. అసెంబ్లీ స్పీకర్, కాంగ్రెస్ నేత సిపి జోషి నాథద్వారా నియోజకవర్గంలో ఓటమి చెందారు. పోటీ చేసిన ఏడుగురిలో ముగ్గురు బీజేపీ ఎంపీలు ఓడిపోయారు. ప్రతిపక్షనేత, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ పునియా అంబర్ నియోజకవర్గం నుంచి ఓటమి చెందారు.కాగా రాజస్థాన్ సీఎం అశోక్‌గెహ్లాట్ తన రాజీనామాను గవర్నర్‌కు అందజేశారు.మరోవైపు మధ్యప్రదేశ్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే ఓటమి పాలయ్యారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215